## ఆలయ పున:నిర్మాణ బాలాయం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**బనగానపల్లె, మార్చి11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో గల శ్రీ కొట్నాల లక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయంను తిరుమల తిరుపతి దేవ స్థానం వారి నిధులు రూ. 6కోట్లతో ఆలయ జీర్ణోద్ధారణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అందులో భాగంగానే నేడు బాలాయం కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మలు హాజరై బాలాయం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం కొండపేటలో అతిపురాతనమైన శ్రీ కొట్నాల లక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో తిరుమల తిరుపతి దేవస్థానం నాటి చైర్మన్ వై. వి. సుబ్బారెడ్డి కార్యనిర్వహణాధికారి ధర్మారెడ్డిలను కలిసి వెంకటేశ్వరస్వామి ఆలయానికి పూర్వవైభవం తీసుకురావాలని వారి దృష్టికి తీసుకువెళ్లడంతో తిరుమల తిరుపతి దేవస్థానం వారు రూ. 6కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగానే మొదటి విడతగా రూ. 2కోట్ల నిధులు మంజూరు చేసి ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించడం జరిగిందని చెప్పారు. బనగానపల్లె పట్టణంలో శ్రీ కొట్నాల లక్ష్మివెంకటేశ్వ రస్వామి ఆలయ నిర్మాణం త్వరలోనే చేపట్టడం జరుగుతుందని అతి త్వరగా ఆలయ నిర్మాణం చేపట్టి భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ జీర్ణోద్ధారణ కమిటీ చైర్మన్ డాక్టర్ రవికుమార్ ఆయన సతీమణి డాక్టర్ గీతా, నూకల వెంకటసుబ్బ య్య, సిహెచ్ నాగిరెడ్డి, కాపులపల్లె తులసిరెడ్డి, ఎస్ఎస్ఎం సుబ్రహ్మణ్యం, భాను ముక్కల సహకార పరపతి సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, చక్రపాణి, సి. వి. గోపాల్, వేముల రామకృష్ణయ్య, నల్లగట్ల వెంకటేశ్వర్లు, నూకల విజయ్కు మార్, వైఎస్సార్సీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు అంబటి రవికు మార్రెడ్డి, నీలి పుల్లయ్య, అన్నెపురెడ్డి మాధవిరెడ్డి, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, పట్టణ పెద్దలు, రైతు సంఘం పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల కోసం అహర్నిషలు కృషి చేస్తా

:- ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి బంటనహాల్ నాగరాజు

**ఆలూరు, మార్చి 11, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ సమస్యల కోసం అహర్నిషలు కృషి చేస్తానని ఎస్టియు రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బంట నహాల్ నాగరాజు తెలిపారు. గత నెల 17,18వ తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఎస్టియు రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలూరుకు చెందిన బంటనహాల్ నాగరాజును ఎస్టియు రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులో భాగంగా సోమవారం పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్టియు ఆద్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఎస్టియు మండల అధ్యక్షుడు అశ్విన్కుమార్ మాట్లాడుతూ మన ఆలూరుకు చెందిన నాగరాజు మండల స్థాయి, జిల్లా స్థాయిలో పనిచేస్తూ రాష్ట్ర స్థాయికి ఎన్నిక కావడం చాలా సంతోషకరమన్నారు. సీనియర్ నాయ కులు ఈరన్న మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఆలూరు తాలుకకు రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. తిమ్మప్ప మాట్లాడుతూ కష్టపడితే కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని దానికి ఉదాహరణ నాగరాజు అని అభినందించారు. సన్మాన గ్రహీత నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మన ఆలూరు ప్రాంతానికి గుర్తింపు లభించడం సంతోషించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర స్థాయి కార్యవర్గంలో స్థానం ద్వారా తనమీద భాద్యతలు పెరిగాయన్నారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయ సమస్యల కోసం అహర్నిషలు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఆయనను శాలు వా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దఈరన్న, వీరస్వామి, రామలింగయ్య, రామకృష్ణారెడ్డి, జయమ్మ, మంజుల మ్మ, మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం రమణయ్య తదితరులున్నారు.

## అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**ఆదోని రూరల్, మార్చి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అక్రిడేషన్ కలిగిన జర్నలి స్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన (ఏపిడబ్లు య్జెఎఫ్) అధ్యక్షులు బసవరాజు, ప్రధాన కార్యదర్శి మునెప్పలు డిమాండ్ చేశారు. ఏపిడబ్ల్యుజెఎఫ్ ఆద్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి శేషయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. ప్రభుత్వ ఆర్డర్ ప్రకారం ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకుని ఇప్పటికే అధికారులు కూడా పరిశీలించడం జరిగిందన్నారు. ఇంతవరకు స్థలాలు కొనుగోలు చేసినట్లు కానీ కేటాయించడం కానీ జరగలేదని వెంటనే జర్నలిస్టులకు స్థలాలు చూపి అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శంషీర్ ఖాన్, మల్లికార్జున, మురళీకృ ష్ణచారి, తిమ్మప్ప, రఘునాథ్రెడ్డి, రుపాస్ నవీన్కుమార్, రమేష్రెడ్డి, చంద్రమో హన్, చంద్రయ్య, శ్రీనివాసులు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి లేనిలోటు ఎవరూ తీర్చలేనిది

:-టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్రెడ్డి



**వగరూరు(మంత్రాలయం), మార్చి 11, ప్రభాతవార్త:** టిడిపి పార్టీలో వగరూరు రామిరెడ్డి లేనిలోటు ఎవరూ తీర్చలేనిదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో రామిరెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలకు శ్రీనివాస్రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రామిరెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. టిడిపి పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం వి. తిమ్మాపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త శివరాం స్కూటర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో శివరాంను పరామర్శించాడు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్ ఎల్లారెడ్డి, అబ్దుల్, పవన్కుమార్, గోపాల్, లింగప్ప, దస్తగిరి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**మాధవరం(మంత్రాలయం), మార్చి 11, ప్రభాతవార్త:** పాత్రికేయుల నూతన డైరీ, క్యాలెండర్ను(ఏపియుడబ్ల్యుజె) టిడిపి నియోజకవర్గ నాయకులు రాఘవే ంద్రరెడ్డి, రఘునాథ్రెడ్డితో కలిసి సోమవారం ఆవిష్కరించారు. పాత్రికేయులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని రాఘవేంద్రరెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం పాత్రికేయులు రాఘవేంద్రరెడ్డిని దుశ్శాలువా, పూలమాలతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజె తాలుకా అధ్యక్షులు జయరాజు, ప్రధాన కార్యదర్శి హుసేని, కోశాధికారి సాబువలి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు గోవిందు, మండల అధ్యక్షులు భీమరాయ, కోశాధికారి రఫి, రామస్వామి, వెంకటేష్, వీరేష్, మెహబూబ్, కాంతం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం



**కొత్తపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త డా. సుధీర్దారా తెలిపారు. సోమవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో ఆయన ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆఆయన మాట్లాడుతు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు 99శాతం నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహాన్రెడ్డి అన్నారు. పేదలు అభివృద్ధి చెందాలంటే తిరిగి జగనన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అందుకు అందరు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ సోముల సుధాకర్రెడ్డి, నాగంపల్లిససోషైటి చైర్మన్ గౌరు జనార్ధనరెడ్డి, కో-ఆప్సన్ మెంబర్ మొహ్మద్గౌస్, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ నాగెల్లయ్య, నాయకులు నారాయణరెడ్డి, రమేష్బాబు, శ్రీనువాసులుయాదవ్, రహాంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ థియేటర్ అధినేత ఔదార్యం



**నందికొట్కూరు, మార్చి 11, ప్రభాతవార్త:** పట్టణంలోని 26వ వార్డులో నివాసం ఉంటున్న షేక్ పర్వీన్ అనే వృద్దురాలికి రెండు కాళ్ళు పనిచేయక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న శ్రీరామ థియేటర్స్ అధినేత యం. రామిరెడ్డి రూ. 10 వేలు విలువ చేసే వీల్ చైర్ను అమెకు అందజేశారు. సోమవారం జరి గిన వార్డు కౌన్సిలర్ మందడి వాణి, వైకాపా నాయకులు మందడి రవీంద్రా రెడ్డి, సచివాలయ కన్వీనర్ పోరెడ్డి జగదీశ్వర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు



**రచ్చుమర్రి(మంత్రాలయం), మార్చి 11, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి, సుంకేశ్వరి, మాలపల్లి గ్రామా ల్లో కేంద్ర బాలగాలు కవాతు నిర్వహించినట్లు సిఐ ఎరిషావలి సోమవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు త్వరలోనే సార్వత్రిక ఎన్నికలు జరుగుతుండడంతో మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన రచ్చుమర్రి, సు ంకేశ్వరి, మాలపల్లి గ్రామాల్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరు కూడా అల్లర్లు సృష్టించినా, గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా సహించేది లేదని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణమూర్తి, ఏఎస్ఐ బందేన వాజ్, సిబ్బంది వీరేష్, వీరాంజినేయులు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.బి.ఐ.వైఖరిని నిరసిస్తూ బ్యాంక్ వద్ద సిపియం ధర్నా



**నందికొట్కూరు, మార్చి 11, ప్రభాతవార్త:** ఎన్నికల బాండ్ల వివరాలను ప్రకటించడంలో ఎస్బిఐ వైఖరిని నిరసిస్తూ సిపియం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్బిఐ బ్యాంక్ వద్ద ధర్నా చేసి నిరసన తెలిపారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం. నాగేశ్వరావు మాట్లాడుతు ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, గత నాలుగు ఏళ్ళలో అమ్మిన బాండ్లు వాటిని కొన్నవారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి ఈ నెల 6వ తేదీలోగా బ్యాంక్ అంధించాలని ఈసి ఆ వివరాలను మార్చి 13లోగా బహిర్గత పరచాలని సుప్రీంకోర్టు తీర్పులో ఆదేశించిందని అయితే కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు ఎస్బిఐ విఫలమైందని ఆయన తెలిపారు. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిస ిందని ఆ వివరాలను వెల్లడించడనికి బదులు ఎస్బిఐ మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించిందన్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఒత్తిళ్ళ కారణంగానే ఎస్బిఐ సహించరాని వైఖరి తీసుకుందని ఆయన తెలిపారు. అనంతరం బ్యాంక్ మేనేజర్కు వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు కె. బాస్కర్రెడ్డి, వ్యాకాస నాయ కులు పక్కీర్సాహెబ్, టి. వేణుగోపాల్, ఓబులేషు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి11, ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) సోమవారంనాడు కడప జిల్లా వాస్తవ్యులు వై. జయకృష్ణ వారిచే హరికథ కార్య క్రమం నిర్వహించడం జరిగింది. అదే విదంగా గోదా నరసింహరావు మరియు వారి బృదం, తిరువూరు, కృష్ణజిల్లా వారిచే భక్తిరంజిని కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాగా శ్రీసా ్వమిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ప్రతిరోజు హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజిని లాంటి ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## క్రైస్తవ ఆస్తులు, ఆలయాలను పరిక్షించాలి



**ఆలూరు, మార్చి 11, ప్రభాతవార్త :** ప్రభుత్వాలు క్రైస్తవ ఆస్తులు, ఆలయాలను పరిరక్షించాలని ఆలూరు నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వై ప్రకాశం అన్నారు. సోమవారం పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో ఆలూరు పాస్టర్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దేవదానం అధ్యక్షతన ఆలూరు తాలుక పాస్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వివిధ సంఘాల పాస్టర్లు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు క్రైస్తవులను ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకుగా వాడుకుని అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదన్నారు. క్రైస్తవుల సమస్యలను పరిష్కరించే వారికే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. క్రైస్తవ ఆస్తులను, ఆలయాలను పరిరక్షించి ప్రతి మండలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న పాస్టర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, క్రైస్తవ సమాదుల స్థలాన్ని అభివృద్ధి చేసి ప్రహారీగోడ ఏర్పాటు చేయాలన్నారు. సువార్త పరిచర్యలకు స్వేచ్ఛనివ్వాలన్నారు. క్రిస్టియన్లు దళిత క్రైస్తవులుగా గుర్తించి పాస్టర్లపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. చర్చిల నిర్మాణాలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించి ప్రతి నియోజకవర్గ కేంద్రంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ కార్య దర్శి శ్యాంబాబు, ఉపాధ్యక్షులు బెన్హర్ బాబు, కోశాధికారి టి ఏసన్న, సహాయ కార్యదర్శి విజయ్కుమార్, లీగల్ అడ్వైజర్ విజయరాజు, కమిటీ సభ్యులు పాస్టర్లు మారెన్న, పాల్, రాజేష్, జాన్, వెస్లీ దేవరాజు, సుకు మార్, ప్రకాష్, రాజేష్, పౌలయ్య, వినోద్, దిలీప్ పాల్గొన్నారు.

## ఎన్నికల విధులపై నోడల్ ఆఫీసర్లకు అవగాహన

**ఆదోని రూరల్, మార్చి 11, ప్రభాతవార్త :** ఎన్నికల విధులపై ఆదోని నియోజకవర్గ నోడల్ ఆఫీసర్లకు సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నోడల్ ఆఫీసర్లు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వీటిపై త్వరలో జిల్లా స్థాయిలో నోడల్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని 256పోలింగ్ కేంద్రాలు, 26 సెక్టోరల్ మరియు రూట్ ఆఫీసర్ టీమ్స్, 16 నోడల్ ఆఫీసర్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలక్షన్ కోడ్ ఎప్పుడు వచ్చినా అధికారులందరు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి శేషయ్య, తహశీల్దార్ హసీనా సుల్తానా, ఎంపిడిఓ విజయశేఖర్ వర్మ, ఎలక్షన్ డిపు ్యటీ తహశీల్దార్ రామేశ్వర్రెడ్డి, డిఎల్పిఓ పరిపాలనాధికారి వీరభద్రప్ప, డిఎల్డిఓ నాగేశ్వరరావు, మున్సి పల్ అసిస్టెంట్ కమీషనర్ అనుపమ్మ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## ఈవిఎం యంత్రాల పనితీరుపై ప్రజలకు అవగాహన



**ఆదోని రూరల్, మార్చి 11, ప్రభాతవార్త :** సబ్ కలెక్టర్/ఎన్నికల అధికారి శివనారాయణశర్మ ఆదేశాల మేరకు ఈవిఎం యంత్రాల పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు డిఎల్పిఓ కార్యాలయ పరిపాలనాధికారి వీరభద్రప్ప తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎం యంత్రాలపై మరియు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల పనితీరుపై అవగాహన కల్పించామన్నారు. ఎన్నికల్లో ఓటర్లు తడబాటుకు గురికాకుండ యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇందుకోసం డెమో ప్రదర్శనలు కల్పించామన్నారు.

## బుడగజంగాల అభివృద్ధికి కృషిచేస్తాం

:-వైసిపి యువజన నాయకులు ప్రదీప్రెడ్డి



**మంత్రాలయం, మార్చి 11, ప్రభాతవార్త:** మంత్రాలయంలో ఉన్న బేడ, బుడగజంగాల అభివృద్ధికి తాము ఎల్ల్లప్పుడూ కృషి చేస్తామని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై. ప్రదీప్రెడ్డి అన్నారు. సోమవారం మంత్రాలయలో నూతనంగా నిర్మించిన బడగజంగాల కమ్యూనిటీ హాల్ను ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడగజంగాల నాయకుల విన్నపం మేరకు కమ్యూనిటీ హాల్ను నిర్మించినట్లు తెలిపారు. అంతకుముందు మంత్రాలయంకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రదీప్రెడ్డిని దుశ్శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్రెడ్డి, సర్పంచ్ భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి రాఘవేంద్ర, జనార్దన్రెడ్డి, బొంబాయిశివ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణమే మన అందరి లక్ష్యం



**కర్నూలు విద్య, మార్చి 11, ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత భారత నిర్మా ణమే మనందరి లక్ష్యం. మత్తు రహిత దేశ నిర్మాణం కోసం బలమైన కుటుంబ వ్యవస్థ ఎంతో అవసరమని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహి ళా ఐక్యవేదిక కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సమలత కోరారు. కర్నూలు నగరంలోని 48వ వార్డు రోజా వీధిలో మత్తు వద్దు-దేశా భివృద్ధి ముద్దు అంటూ యువతను మత్తు నుంచి కాపాడాలంటూ ప్లకా ర్డులు ప్రదర్శించారు. ఈసందర ్భంగా నగర అధ్యక్షురాలు మాట్లాడుతూ పెరుగుతున్న మాదకద్రవ్యాల వ్యసనం అందరిలో అందోళన కలిగిస్తుం దని యువత మత్తుకు బానిసలే చెప్పుకున్న వారిలో మార్పు తీసుకు వచే ్చందుకు తమవంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. నారాయణమ ్మ, మరియమ్మ, మద్దమ ్మ, గోవిందమ్మ, కర్రెమ్మ, పాల్గొన్నారు.

## వైసిపి పట్టణ అధ్యక్షులు దేవాపై చర్యలు తీసుకోవాలి



**ఆదోని రూరల్, మార్చి 11, ప్రభాతవార్త :** గత వారం 2వ వార్డు సచివాలయంలో వాలంటీర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించిన వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, నాయకులు వీరాంజనేయులు, రఘుల మీద చర్యలు తీసుకోవాలని టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తిమ్మప్ప, టిడిపి లీగల్ సెల్ సభ్యులు దేవరా జ్లు డిమాండ్ చేశారు. టిడిపి ఆద్వర్యంలో సోమవారం స్థానిక స్పందన, మున్సి పల్ కమీషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సం దర్బంగా వారు మాట్లాడుతూ గత వారం 2వ వార్డు సచివాలయంలో వైసిపి నాయకులు వాలంటీర్లతో సమావేశం నిర్వహించడం దుర్మార్గమన్నారు. సచివాల యం మరియు వాలంటీర్లు ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారం అని అలాంటిది అధికార పార్టీ నాయకులు సమావేశాలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే సచివాలయ సిబ్బంది, ఆ సమావేశంలో పాల్గొన్న వాలంటీర్ల మీద మరియు సమావేశం నిర్వహించిన వైసిపి నాయకుల మీద చర్యలు తీసుకోవాలన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొనా ్నరు.

## ప్రణాళిక బద్దంగా చదివితే ఉత్తమ ఫలితం: ఎస్ఐ సతీష్కుమార్..

-పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత..



**కోసిగి, మార్చి 11, ప్రభాతవార్త :** ఏ విద్యార్థి అయినా పరీక్షలల్లో ప్రణాళిక బద్దంగా చదివితే ఉత్తమ ఫలితాలను స్వంతం చేసుకోవచ్చని, దీంతో వంద శాతం మార్కులను కైవసం చేసుకోవాలని ఎస్ఐ సతీష్కుమార్ అన్నారు.. సోమవారం స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థినీయులకు ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను ఎస్ఐ సతీష్కుమార్ చేతుల మీదుగా అందజేసారు.. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షులు ఈరేష్ అధ్యక్షతన, కస్తూరిబాగాంధీ పాఠశాల ప్రిన్సి పల్ సభానా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్కుమార్ మాట్లాడుతూ కోసిగి ప్రాంతం అక్షరాస్యతలో ఎంతో వెనుకబడి ఉందని, ముఖ్యంగా ఈ ప్రాంతంలో వలసలు ఎక్కువ ఉండడంతో పిల్లలను కూడా వారితో పాటు తీసుకెళ్లడం జరుగుతోందని, దీంతో చదువుకునే పిల్లలు మధ్యలోనే చదువు ఆగిపోవడంతో అక్షరాస్యత పెరగడం లేదన్నారు.. అందుకే ప్రస్తుతం చదువుతున్న విద్యార్థినీయులు కష్టపడి చదివి తప్పని సరిగా ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాల వారికి, ముఖ్యంగా మండలానికి మంచిపేరును తీసుకురావాలని కోరారు.. అనంతరం పదో తరగతి పరీక్షలపై అవగాహన కల్పించి పరీక్షలంటే భయం పోగొట్టేలా పలు సూచనలు చేసారు.. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ తాలుకా కార్యదర్శి రాజు, మండల కార్యదర్శి అంజి, వీరేష్, పురుషోత్తం, హాజీ, హనుమంతు, జిలానీ, అమృతరాజు, నబీ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు..

## పేదల ప్రజల అభివృద్ధి జగనన్న లక్ష్యం

- సొంతింటి కల జగనన్నతో సాకారం



**బనగానపల్లె, మార్చి11, ప్రభాతవార్త:** ప్రతి పేదవాడికి సొంతింటి కల రాష్ట్ర ముఖ ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డితోనే సాధ్యమైందని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డిలు అన్నారు. బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో సోమవారం ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి మరియు నంద్యాల జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డిల చేతుల మీదుగా ప్రభుత్వం మంజూరుచేసిన ఇళ్లులేని ప్రతి పేదవారికి 230 ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరిగిందని, సంక్షేమ పథకాలు ప్రతిఒక్కటి పేద ప్రజలకు అందజేయడం అందులో భాగంగా ఇళ్లులేని పేదవారు ఇళ్ల పట్టాలను వారి పేరు మీదుగా ఇళ్లను రిజిస్టర్ చేయడం గర్వకారణమని రాబోవు ఎన్నికల్లో మన రాష్ట్ర ముఖ్యమ ంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి సుమలత, గ్రామ పంచాయతీ సెక్రటరీ నారాయణమ్మ, వీఆర్వో అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో ఆక్రమణలు అరికట్టండి



**కొలిమిగుండ్ల, మార్చి11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో ఇష్టానుసారంగా ఇంటి స్థలాల ఆక్రమణల పై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నాగరాజుకు సీపీఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. కొలిమిగుండ్ల మండల కేంద్రంతోపాటు ఇటిక్యాల గ్రామ పరిధిలో సర్వేనంబర్ 738, 112, 112ఏ తదితర సర్వేనంబర్లతోపాటు జగనన్న కాలనీ సమీపంలోని ఖాళీ స్థలాల్లో పలువురు ఆక్రమణదారులు ఇష్టానుసారంగా స్థలాలను ఆక్రమణచేసి గోడలు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఆక్రమణదారుల పై చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సీపీఐ పార్టీ జిల్లాస్థాయిలో ఉద్యమిస్తుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రసూల్, గోవిందు, మల్లీశ్వరి, పరమేశ్వరి, రాధ, రాణెమ్మ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

